నమస్తే తెలంగాణ DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 5 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 5, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16

## సిటీ లేక్స్.. కొత్త లుక్స్

స్వరాష్ట్రంలో నగర చెరువులకు పూర్వవైభవం
నాడు కబ్జా కోరల్లో.. నేడు పర్యాటక సిరులు
రూ.494 కోట్లతో సుందరీకరణ
కనువిందు చేస్తున్న సుందర నీటి వనరులు
చెరువుల దత్తతకు కార్పొరేట్ సంస్థల ఆసక్తి
హెచ్ఎండీఏ పరిధిలో 3వేలకు పైగా చెరువులు, కుంటల గుర్తింపు
లేక్ ఐడీలతో జియోట్యాగింగ్

సెంటర్ స్ప్రెడ్‌లో..







శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మియాపూర్‌లో జరిగిన బూత్ కమిటీ సమావేశంలో తొమ్మిదేండ్ల ప్రగతి నివేదికను చూపుతున్న మంత్రి కేటీఆర్, చిత్రంలో ప్రభుత్వ విప్ అరికపూడి గాంధీ, హాజరైన కార్యకర్తలు

# సంక్షేమ నమూనా సమర్థ పాలన

## సీఎం కేసీఆర్ నాయకత్వంలో హ్యాట్రిక్ సర్కార్

ప్రతిపక్ష నేతలు ఢిల్లీ అధిష్ఠానం చేతిలో కీలుబొమ్మలు
రాజకీయం కోసం అనైతిక పొత్తులు
బీఆర్ఎస్ పొత్తు ప్రజలతోనే..
ఆశీర్వదించండి..
అధిక మెజార్టీ ఇవ్వండి
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
రూ. 9వేల కోట్లతో అభివృద్ధి : విప్ గాంధీ
శేరిలింగంపల్లి నియోజకవర్గ బూత్ కమిటీ సమావేశం

12

**కులం కొట్లాట లేదు.. మతం, ప్రాంతం పంచాయతీ లేదు..** ప్రజా సంక్షేమమే నమూనాగా సీఎం కేసీఆర్ సమర్థపాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. ఇలాంటి నమూనానే మున్ముందు కొనసాగించేందుకు ప్రజలు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ స్థాయి పార్టీ బూత్ కమిటీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం శనివారం మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో ప్రభుత్వ విప్ గాంధీ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ ప్రతిపక్ష నేతలు ఢిల్లీ అధిష్ఠానం చేతిలో కీలుబొమ్మలని విమర్శించారు. రాజకీయం కోసం అనైతిక పొత్తులు పెట్టుకుంటున్నారని, బీఆర్ఎస్ పొత్తు మాత్రం ప్రజలతోనేనని స్పష్టం చేశారు. దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గాల్లో ఒకటిగా ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ అభ్యర్థి అరెకపూడి గాంధీని అధిక మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. **- మియాపూర్, నవంబర్ 4**

# ప్లీజ్.. పార్టీ మారొద్దు!

కమలంలో రాజీనామాల కలకలం
నాయకులు, కార్యకర్తలను బుజ్జగిస్తున్న పెద్దలు



10

గ్రేటర్‌లో కార్పొరేటర్లు, ఆశావహులతో అధిష్ఠానం మంతనాలు
ఓ వైపు ప్రధాని సహా కేంద్ర మంత్రుల ప్రచారం
మరోవైపు కాషాయం పార్టీ ఖాళీ అయ్యే దుస్థితి
ఇటీవల అంబర్‌పేట, హిమాయత్ నగర్ కార్పొరేటర్ దంపతులు బీఆర్ఎస్‌లోకి
అయోమయంలో కాషాయం పెద్దలు

**కమలంలో** రాజీనామాల పర్వం కొనసాగుతున్నది. దీంతో రాష్ట్ర కాషాయ పెద్దల్లో వణుకుపుడుతున్నది. ఓ వైపు తెలంగాణలో ప్రధాని సహా కేంద్ర మంత్రులు ఎన్నికల ప్రచారానికి వస్తుండటం.. మరోవైపు గ్రేటర్ బీజేపీ నాయకులంతా పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరుతుండటంతో కాషాయం ఖాళీ అయ్యే దుస్థితి ఏర్పడింది. దీంతో బెదిరిపోయిన రాష్ట్ర అధినాయకత్వం బుజ్జగింపుల పర్వానికి తెరలేపింది.

**- సిటీబ్యూరో, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)**



మల్లిఖార్జుననగర్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌కు మహిళల హారతి

# గులాబీదే జోరు

హోరాహోరీగా ప్రచారం
భారీ మెజార్టీ లక్ష్యంగా ఎత్తుగడలు
బూత్ స్థాయి కార్యకర్తల సమావేశాలు
ఆత్మీయ సమావేశాలతో ప్రచారానికి పదును

I

గ్రేటర్‌లో రాజకీయం వేడెక్కింది. పోరు బరిలో నిలిచే అభ్యర్థులెవరో తేలిపోవడంతో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజాక్షేత్రంలో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ప్రతిపక్షాలు జాతీయ, రాష్ట్ర స్థాయి నేతలతో బహిరంగ సభలు, రోడ్ షోలు, అంతర్గత సమావేశాలతో పాటు స్టార్ క్యాంపెయిన్‌లను ప్రచార పర్వంలోకి దించేందుకు ప్రణాళికలు రూపొందిస్తుండగా, రెండున్నర నెలలుగా గులాబీ పార్టీ అభ్యర్థులు ప్రజాక్షేత్రంలోనే ఉంటూ అన్ని వర్గాల ప్రజల మద్దతును కూడగట్టి తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దారు. మొత్తంగా ప్రచార పర్వంలో గులాబీపార్టీదే జోరు కనిపిస్తున్నది. **- సిటీబ్యూరో, నవంబర్ 4 (నమస్తే తెలంగాణ)**